ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.05.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జూన్ 2వ తేదిన రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది.
2. బిఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డి హత్య విషయంలో ఎటువంటి ఆధారాలు లేకుండా బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపణలు చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.
3. ఢిల్లీ మద్య విధాన కుంభకోణం కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ దరఖాస్తుపై విచారణను ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ కోర్టు ఈనెల 27కు వాయిదా వేసింది.
4. 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 58 లోక్ సభ నియోజక వర్గాల్లో రేపు జరిగే 6వ దశ పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పుర్తయ్యాయి.

**JUPALLY:**

శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్త హత్య విషయంలో ఎటువంటి ఆధారాలు లేకుండా బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు రాజకీయం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంత్రి కృష్ణారావు, పిసిసి నాయకుడు మల్లు రవితో కలిసి ఈరోజు గాంధిభవన్లో విలేకరులతో మాట్లాడుతూ... హత్యకు గురైన వ్యక్తి రాజకీయాలతో సంబంధం లేదని, మాజీ శాసనసభ్యునికి అనుచరుడైన శ్రీధర్ రెడ్డికి కుటుంబంలోనే ఆస్థుల వివాదాలు ఉన్నాయని తెలిపారు. హత్యను ఖండిస్తూ దీనిపై నిజనిర్ధారణకు ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని మంత్రి తెలిపారు. ప్రకటన చేసే ముందు కెటి రామారావు, మాజీ ఐపిఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ నిజాలు తెలుసుకోవాలని సూచించారు. **MSL**

**CS:**

జూన్ 2వ తేదిన రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు అధికారులతో సమీక్ష జరిపారు. ఉత్సవాల నిర్వహణకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చినందున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట గన్ పార్క్ దగ్గర తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తారని అన్నారు. అందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరారు. ఉత్సవాల్లో పాల్గొనే ప్రజలకు ఎండ వేడిమి తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**PN**

**KAVITHA:**

ఢిల్లీ మద్య విధాన కుంభకోణం కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ దరఖాస్తుపై విచారణను ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ కోర్టు ఈనెల 27కు వాయిదా వేసింది. ఆరోజుకు కౌంటర్ దాఖలు చేయనున్నట్లు ఈడి తెలిపింది. కవిత బెయిల్ అభ్యర్థనపై వాదన వినిపించేందుకు తమ న్యాయవాదులు సిద్ధమే అని కూడా పేర్కొంది. కవిత అరెస్టుకు దారి తీసిన పరిస్థితుల గురించి ఆమె న్యాయవాదులు వివరించారు.

**DESK**

**MLC:**

వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నిక దృష్ట్యా రాచకొండ కమీషనరేట్ పరిధిలో భువనగిరి జోన్ లో 144 సెక్షన్ విధించారు. నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని పోలీసులు తెలిపారు. ఈనెల 27న పోలింగ్ పూర్తయ్యే వరకు ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఇలా ఉండగా, వాణిజ్యం, వ్యాపార,

పారిశ్రామిక సంస్థలు, ఇతర ప్రైవేట్ సంస్థలు తమ సిబ్బంది ఓటు వేయడానికి వీలు కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు.

**PN**

**<u>విత్తన మేళా - కరీంనగర్</u>**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రతి యేటా విత్తన మేళాలు నిర్వహిస్తున్నామని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. మంజులత, ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. క్షేత్ర ఆవరణలో విత్తన మేళా , విత్తన ప్రదర్శనతో పాటు రైతులకు విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేళాకు కరీంనగర్ తో పాటు సిరిసిల్ల , పెద్దపల్లి జిల్లాల నుంచి రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం నుంచి విడుదలైన మొక్కజొన్న సంకర రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి అవగాహన కల్పించారు.

**పిటిసి, కరీంనగర్**

**<u>INTERMEDIATE:</u>**

ఇంటర్మీడియేట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ థియరీ పరీక్షలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ముఖ్యమైన పరీక్షలు ఈనెల 31 నాటికి పూర్తవుతాయి. రాష్ట్రంలో పరీక్షల నిర్వాహణ కోసం ఏర్పాటు చేసిన 926 కేంద్రాల్లో 14 వేల 2 వందల మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. పరీక్షల నిర్వాహణను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా విద్యాశాఖ అధికారులతో ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు.

**PN**

**<u>ACCIDENT:</u>**

హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిపై రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండలం, రామనూతుల వద్ద ఈ ఉదయం కారు – బస్సు ఢీ కొన్న ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న బస్సు, అటు నుంచి వస్తున్న కారు పరస్పరం ఢీ కొన్నాయి. మృతులు శివకృష్ణ వరప్రసాద్, మేఘావత్ నిఖిల్, బూర మణిదీప్ స్నేహితులని గుర్తించారు. బస్సు డ్రైవర్ పోలీసులకు లొంగిపోయాడు. మృతదేహాలను పరీక్ష నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**PTC, RR**

**CYBEREBAD:**

చేవెళ్ల సమీపంలోని ఈర్లపల్లిలో ఒక వ్యాపారికి చెందిన భూమిని ఆక్రమించుకున్నాడనే ఆరోపణలపై సైబరాబాద్ పోలీసులు బిఆర్ఎస్ కు చెందిన మాజీ శాసనసభ్యుడు ఏ. జీవన్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. 2002లో ఈర్లపల్లి శివారులో తాను 20 ఎకరాల 20 గుంటల భూమి కొనుగోలు చేశానని, ఒక ఫంక్షన్ హాల్ నిర్మించానని అప్పటి నుంచి ఆ భూమి తన ఆధీనంలోనే ఉందని రాజేంద్రనగర్ ఉప్పరపల్లికి చెందిన సామ దామోదర్ రెడ్డి తన పిర్యాధులో తెలిపారు.

**PN**

**LS 6TH PHASE**

8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 58 లోక్ సభ నియోజక వర్గాల్లో రేపు జరిగే 6వ దశ పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పుర్తయ్యాయి. బీహార్ లో 8 స్థానాల్లో, హర్యాణాలోని మొత్తం 10 స్థానాల్లో, జమ్ము కశ్మీర్ లో ఒక చోట, ఝార్ఖండ్ లో 4 స్థానాల్లో, ఢిల్లీలోని మొత్తం 7 స్థానాల్లో, ఒడిసాలో 6, ఉత్తర్ ప్రదేశ్ లో 14, పశ్చిమ బెంగాల్లో 8 లోక్ సభ నియోజకవర్గాలో రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.

(NSD)

**BHADRADRI KOTHAGUDEM**

భద్రాచలంలో  ఒక నర్సింగ్   కళాశాల విద్యార్థిని   అనుమానాస్పద స్థితిలో మరణించింది. విద్యార్థిని బంధువులు, విద్యార్థులు ఆమె చదువుతున్న మారుతి ప్యారా మెడికల్ కళాశాల వద్ద ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థిని కారుణ్య కళాశాల ప్రాంగణంలో నిన్న రక్తపు మడుగులో కనిపించింది. తలకు గాయాలతో ఆమెను గత రాత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వసతి గృహంలో ఆమెపై ఎవరో దాడి చేసి పై నుంచి కిందకి తోసివేశారని అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తు జరుగుతోంది.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**వరంగల్ జిల్లా కలెక్టర్**

ఖమ్మం - నల్గొండ - వరంగల్ ఉమ్మడి జిల్లాల శాసనమండలి ఉపఎన్నికల్లో ఓట        రుగా నమోదు చేసుకున్న పట్టభద్రులు  జాబితాలో  తమ పేరును  పరిశీలించు కోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్  పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో నమోదు చేసుకున్న పట్టభద్రుల  కు ఓటర్ స్లిప్స్ పంపిణీ చేశామని ,  స్లిప్ అందని పట్టభద్రులు   https://Ceotelangana.nic.in  వెబ్సైట్ లో తమ ఓటును పరిశీలించుకోవాలని ఆమె సూచించారు.

పి టి సి, వరంగల్

**నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు**

ఆసిఫాబాద్  జిల్లాలో నకిలీ విత్తనాల కట్టడికి జాయింట్ టాస్క్ ఫోర్సు బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్    ,  డీఎస్పీ సదయ్యతో కలిసి విత్తనాల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం   లో   మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు    విక్రయిస్తూ

పలుమార్లు పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గుర్తింపు పొందిన దుకాణాల నుండి విత్తనాలను కొనుగోలు చేయాలని ఆయన రైతులకు సూచించారు.

**పి టి సి, ఆసిఫాబాద్ జిల్లా**

**<u>నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్</u>**

కేంద్ర సెక్రటేరియట్ పరిధిలోని వివిధ శాఖల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు నాగర్ కర్నూల్ జిల్లాలోని 5 గ్రామాల్లో ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులు , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతెన్నులపై గత ఐదు రోజుల పాటు అధ్యయనం చేసినట్లు కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని గ్రామాలలో సాగునీటి వనరులు వ్యవసాయం, ఉద్యాన పంటలతో ప్రజల జీవనం , విద్య , వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయని అధ్యయనంలో తేలిందని తెలిపారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23rd MAY, 2024**

**SDP : HR**

**PAGE NO: 01**

**<u>ACCIDENT:</u>**Three persons were killed on the spot after the car they were in collided head on with a bus on the Hyderabad-Srisailam Highway this morning. Three friends-- Shiva Krishna Varaprasad, Megavat Nikhil, an interior designer and Bura Mandeep working in an automobile company, were killed in the accident near Ramanuthula Village of Amangal mandal in Rangareddy district . The bus was moving from Hyderabad towards Srisailam while the three men were travelling in the opposite direction when the accident happened," said Amangal circle inspector B. Pramod Kumar. The police are yet to ascertain which vehicle was being driven on the wrong side. The bus driver has surrendered and is currently in police custody The bodies have been sent to Kalwakurthy Government Hospital for postmortem. PTC/RR 11

**<u>KAVITHA:</u>** The Rouse Avenue Court today posted the arguments related to bail petition filed by BRS MLC K Kavitha to 27 th of this month in connection with Delhi liquor scam. The Enforcement Directorate (ED) informed court that it would file a counter petition on May 27 and added that its advocates were ready to submit their arguments on Kavitha's bail petition. On behalf of Kavitha, the defence advocates explained in detail the circumstances that led to her arrest. **DESK 6**

**<u>INTERMEDIATE:</u>** The Intermediate public advanced supplementary theory examinations (IPASE) for May/June 2024 began today. Major examinations will conclude will be held on May 31. Around 926 examination centres were set up for the examinations monitored by 14,200 invigilators. For effective conduct of the examinations, a district level high power committee has been established, including the district collector, SP and various educational officers. PN 6

**<u>MLC:</u>** State police imposed Section 144 CrPc prohibiting assembly of four or more people in an area in Bhongir Zone of Rachakonda Police Commissionerate limits in view of biennial elections of State Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates' Constituency on Monday. The prohibitory order will remain in force from tomorrow till May 27 at all polling locations in the zone till completion of the elections. The Election Commission of India (ECI) has made elaborate arrangements for the smooth conduct of council elections. PN 7



**<u>ADD MLC:</u>** Meanwhile Chief Electoral Officer (CEO) Vikas Raj asked all the private managements and authorities of business, trade, industrial undertaking or other establishments in the State to grant necessary facilities to their employees to cast their vote during byelection to State Legislative Council. PN 4

**<u>NAWAB:</u>** The 58th death anniversary of the last Nizam of Hyderabad, Nawab Mir Osman Ali Khan, was observed yesterday. Members of the erstwhile royal family and of various social organisations paid floral tributes at his mausoleum at Masjid-e-Jodi in King Kothi. Syed Abdullah Quadri, Secretary Awqaf Committee HEH the Nizam, Mohammed Abdul Qadeer Siddiqui, Superintendent Mecca Masjid, Mohammed Rizwan Qureshi, Khateeb Mecca Masjid, and Syed Abbas, Assistant Secretary Awqaf Committee, historians, social activists and others paid the floral tributes. Born on April 6, 1886, Mir Osman Ali Khan was the last ruler of the princely State of Hyderabad, from 1911 to 1948. AYAZ 9(ONLY FOR URDU)

**<u>JUPALLY:</u>** State Excise Minister Jupally Krishna Rao today faulted the BRS working president K T Rama Rao for politicizing the killing of Sridar Reddy without getting facts behind the incident. Minister Jupally Krishna Rao and TPCC

leader Mallu Ravi who spoke to mediapersons at Gandhi Bhavan said the deceased, has nothing to do with politics. They said Sridar Reddy was close to a former MLA and added there are property disputes within Sridar Reddy's family. Condeming the murder the Minister said the government would conduct a fair probe into the murder case to find the facts, The Minister further alleged that K.T. Rama Rao and former IPS officer RS Praveen Kumar must know facts before making any statements. The BRS working president has no right to question me and those who harassed Dalits have no right to talk about the death, he said.MSL11

**POLYCET:** The Polytechnic Common Entrance Test (POLYCET) 2024 was held at 250 centres across the State today. About 89.23% candidates took the exam. The SBTET conducted Polytechnic Common Entrance Test (POLYCET)-2024 Examination successfully across the State for Diploma Courses (Engineering & Non-Engineering) offered by State Board of Technical Education & Training, Hyderabad and Diploma Courses in Agriculture, Veterinary and Horticulture Universities. PN 6



**DEATH**: Tension prevailed at a private paramedical college in Bhadrachalam town of Bhadradri Kothagudem district today after a nursing student died under suspicious circumstances. The deceased student’s relatives and students staged a protest at the Maruthi Paramedical College, leading to a tense situation. The student Karunya was found in an unconscious state and a pool of blood in the college premises yesterday. The student allegedly had a head injury and was shifted to a government hospital where she succumbed yesterday night. Angry over the incident, her relatives launched a protest at the college today. College students also joined the protest, demanding justice for Karunya’s family. The girl’s family suspects that someone assaulted her in the hostel and pushed her down from an upper floor. Police said they were investigating the case. PTC/BKG 11

**LS SIXTH PHASE**: The stage is all set for the sixth phase of the Lok Sabha polls in 58 Parliamentary Constituencies tomorrow. In this phase, eight Lok Sabha seats in Bihar, all ten seats in Haryana, four seats in Jharkhand, all seven seats in Delhi, six in Odisha, 14 seats in Uttar Pradesh, eight seats in West Bengal and one Parliamentary Constituency in Jammu and Kashmir will go to polls. The voting will begin at 7 AM. Elaborate arrangements have been made by the Election Commission to ensure smooth and hassle free voting in these areas. Security has also been beefed up in the polling areas to avoid any untoward incident and ensure free, and fair polls. NSD 9

**CS:** Chief Secretary Santhi Kumari held a meeting with senior officials and reviewed the arrangements to be made for the State Formation Day on the 2nd of June. With the ECI giving permission to the government to hold the State formation day, Chief Secretary instructed the officials to make elaborate arrangements in a befitting manner. Chief Secretary stated that the state formation day celebrations will be held at Parade Grounds in Secunderabad. Chief Minister Revanth Reddy will first visit Gun Park and pay tributes to the martyrs at the Telangana Amaraveerula Stupam. Chief Secretary directed the police department to make arrangements accordingly. The R&B department was directed to provide barricading and arrange shamiyans/shade to ensure that people are not exposed to sun. PN 11



**CYBERABAD:** The Cyberabad police booked a case against the former BRS MLA A. Jeevan Reddy for allegedly grabbing a businessman's land at Erlapally village in Chevella. In the complaint, the businessman, Sama Damodhar Reddy, a resident of Upparpally village in Rajendranagar said he purchased 20 acres 20 guntas land on the outskirts of Erlapally village in 2002 and constructed a function hall . Since then he has been in possession of the land. PN 6

**HEADLINES**

**1.** Election Commission gives permission to conduct the State Formation Day celebrations on the 2nd of June.

**2.** State Excise Minister Jupally Krishna Rao faults the BRS working president K T Rama Rao for politicizing the killing of BRS activist Sridar Reddy without getting facts behind the incident.

**3.** The Rouse Avenue Court posts the arguments on bail petition filed by BRS MLC K Kavitha to 27th of this month.

**4.** Stage is all set for the sixth phase of the Lok Sabha polls in 58 Parliamentary Constituencies tomorrow

**ORDER**

CS – JUPALLY – KAVITHA – MLC – ADD MLC – INTERMEDIATE -

**BREAK**

DEATH – LS SIXTH PHASE – ACCIDENT – POLYCET – NAWAB – CYBERABAD – OTHER ITEMS IF ANY…